


ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి నల్గొండ జిల్లా

గురువారం 04-06-2026 | పేజీలు :08


## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నల్లగొండ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**నకిరేకల్, జూన్3,(విజన్ ఆంధ్ర)**



తెలంగాణ స్టేట్‌యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియూ డబ్ల్యూజే –ఐజేయు) నకిరేకల్ లో బుధవారం నల్లగొండ జిల్లా మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. జిల్లాఅధ్యక్షులుగా సీనియర్ జర్న లిస్ట్ గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గా పులి మామిడి మహేందర్ రెడ్డి లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి కి,ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డికి జిల్లా జర్నలిస్టులు,వివిధ సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.జర్నలిస్టుల సంక్షేమం,హక్కుల సాధన,వృత్తి నైపుణ్యం పెంపొందించే దిశగా నూతన కార్యవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు.

## వీధి వ్యాపారుల గుర్తింపు, క్రెడిట్ కార్డుల మంజూరులో జాప్యం

### -భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**భువనగిరి జూన్ 3(విజన్ ఆంధ్ర):**



లబ్ధిదారుల ధ్రువీకరణ పత్రాలు జారీ డాక్యుమెంటేషన్ ఇబ్బందులు అర్హులైన వీధి వ్యాపారుల గుర్తింపు క్రెడిట్ కార్డు మంజూరులో జరుగుతున్న ఆలస్యంపై అధికార దృష్టికి తీసుకెళ్లినారు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. పార్లమెంట్‌లో జరిగిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ సమావేశంలో పాల్గొనీ పీఎం స్వనిధి పథకం అమలు పురోగతిని సమీక్షించారు.వీధి వ్యాపారుల జీవనోపాధి మెరుగుదల, ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ సాధికారత, ఆర్థిక కార్యకలాపాల ప్రోత్సాహంపై కమిటీ చర్చించినారు..ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వీధి వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించి ,ముఖ్యంగా లబ్ధిదారుల ధ్రువీకరణ పత్రాల జారీ, డాక్యుమెం టేషన్ ఇబ్బందులు, అర్హులైన వీధి వ్యాపారుల గుర్తింపు, అలాగే క్రెడిట్ కార్డుల మంజూరులో జరుగుతున్న జాప్యాలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పథకం ప్రయోజనాలు ప్రతి అర్హులైన వీధి వ్యాపారికి సకాలంలో అందేలా విధానాలను సరళీకృతం చేయాలని ఆయన సూచించారు.

## జూన్ 10లోపు పాఠశాలల మరమ్మతు పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, జూన్ 3 (విజన్ ఆంధ్ర)**



విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అన్ని మరమ్మతు పనులను జూన్10లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు (ఎంఈఓలు),ఆర్‌సీఓలు, సంక్షేమ శాఖ అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్,రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.బడిబాట కార్యక్రమం ఏర్పాట్లు, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధుల వినియోగం,పాఠశాల భవనాల మం మ్మతులు,పాఠశాల బస్సుల ఫిట్‌నెస్,అంగన్‌వాడీ కేంద్రాల సౌకర్యాలు,కేజీబీవీలలో పెండింగ్ పనులు,విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ,సంక్షేమ హాస్టళ్ల మరమ్మతులు,పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి పనులు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని పాఠశాలల్లో తాగునీరు, మరుగు దొడ్లు, విద్యుత్,ఫర్నిచర్ తదితర మౌలిక వసతులు సిద్ధంగా ఉంచాలి. పాఠశాల బస్సుల ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తిచేసి విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి.ప్రహరీ గోడల నిర్మాణం,అంగన్‌వాడీ కేంద్రాల్లో మూత్రశాలలు,తాగునీటి సౌకర్యాల కల్పన,ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో చేపడుతున్న పనులు,మోడల్ స్కూళ్లు,కేజీబీవీల మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు యూనిఫాంలను అందజేయాలి.కుట్టు పనులను స్వయం సహాయక మహిళా సంఘాలకు అప్పగించాలి.సంక్షేమ హాస్టళ్లలో బియ్యం నిల్వలు,వంటశాలలు, మరుగు దొడ్లు,డైనింగ్ హాల్స్,తరగతి గదులపరిశుభ్రతపై ప్రత్యేకదృష్టి సారించాలి .విద్యుత్,ప్లంబింగ్ వ్యవస్థలను పూర్తిగా తనిఖీ చేసి సమస్యలు లేకుండా చూడాలి.పాఠశాలల పరిసరాల్లో మురుగు నీరు నిల్వ లేకుండా పరిశుభ్ర వాతావరణం కల్పించాలి.ప్రతి పాఠశాలలో లైబ్రరీలను ఏర్పాటు చేసి విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించాలి.జీరో అడ్మిషన్లు ఉన్న పాఠశాలల్లో ప్రత్యేకకార్యాచరణ చేపట్టి నమోదు సంఖ్య పెంచాలి.జూన్12లోపు విద్యార్థులం దరికీ పాఠ్యపుస్తకాలు అందించాలి.నూతన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులకు ఏఐ ఆధారిత తరగతులు నిర్వహించాలి. పాఠశాలల్లోనే ఆధార్ కార్డులు,కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీకి చర్యలు చేపట్టాలి.ప్రతి విద్యార్థి తెలుగు,హిందీ,ఇంగ్లీష్ మూడు భాషల్లో ప్రావీణ్యం సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి.తెలంగాణ పబ్లిక్ మోడల్ స్కూల్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి.విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి దశరథ,స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి పి.డి. శేఖర్ రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నకిరేకల్‌లో కదం తొక్కిన జర్నలిస్టులు

**ఘనంగా టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా మహాసభలు..**

**భారీగా హాజరైన జర్నలిస్టులు**

**భారీ ర్యాలీ నిర్వహించిన 400 మంది జర్నలిస్టులు**

**జర్నలిస్టుల తరఫున కొట్లాడుతున్న ఏకైక సంఘం**

**టీయూడబ్ల్యూజే (ఐజేయు)**

**రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ**

**నకిరేకల్, జూన్ 3 (విజన్ ఆంధ్ర ):**




నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని వినాయక బ్యాంక్వెట్ హాలులో నల్గొండ జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జర్నలిస్టుల జిల్లా మహాసభలు అత్యంత వైభవంగా జరిగాయి.నల్గొండ జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన జర్నలిస్టుల రాకతో పట్టణం సందడిగా మారింది. మహాసభల ప్రారంభానికి ముందు నకిరేకల్ ప్రధాన కేంద్రంలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి వేదిక వరకు జర్నలిస్టులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జర్నలిస్టులు నినాదాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. జర్నలిస్టుల సంక్షేమంపై సమీక్ష నిర్వహించి,భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె.రామనారాయణ,రాష్ట్ర కమిటీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విరహత్ అలీ మాట్లాడుతూ.. “నల్గొండ జిల్లా అంటేనే ఉద్యమాల పురిటిగడ్డ. అలాంటి చైతన్యవంతమైన నకిరేకల్ గడ్డపై జర్నలిస్టుల మహాసభలు నిర్వహించడం గర్వకారణం” అని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన ఇళ్ల స్థలాలు,అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డుల పంపిణీలో జరుగుతున్న జాప్యంపై నేతలు క్లుప్తంగా, ఘాటుగా చర్చించారు. ప్రభుత్వం స్పందించి జర్నలిస్టుల సంక్షేమానికి భరోసా కల్పించాలని వారు డిమాండ్ చేశారు.రాష్ట్రంలో (మిగతావార్త 2వ పేజీలో )

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**దేవరకొండ, జూన్ 3 (విజన్ ఆంధ్ర):**




దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామంలోని ఫంక్షన్ హాల్ లో శంకర నేత్రాలయ వైద్య బృందంచే, ఎంవిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మునుకుంట్ల వెంకట్ రెడ్డి, విద్యావతి, మునుకుంట్ల తిరుమల్ రెడ్డి సౌజన్యంతో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బుధవారం వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల సౌకర్యార్థం కంటి పరీక్షలతో పాటు అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు సైతం 10 రోజుల పాటు నిర్వహించనుండటం అభినందనీయం అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని వారు పిలుపునిచ్చారు.

## ఘనంగా హరీశ్‌రావు జన్మదిన వేడుకలు

నాగార్జునసాగర్ , జూన్ 03 (విజన్ ఆంధ్ర):



మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు జన్మదిన వేడుకలను యూకేలోని ప్రెస్టన్‌లో ఘంగా నిర్వహించారు.నాగార్జున సాగర్ బీఆర్ఎస్వీ,బీఆర్ఎస్ యూకే నాయకులు బాణాల పవన్ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి హరీశ్‌రావుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బాణాల పవన్ రావు మాట్లాడుతూ హరీష్ రావు తన నిరంతర ప్రజాసేవ తో,అద్భుతమైన నాయకత్వ పటిమతో తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేక ముద్ర వేసుకున్నారని కొనియాడారు.భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి,తెలంగాణ రాష్ట్రానికి మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని ఆకాంక్షించారు.ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని యూకే నాయకులు కోరుకుంటున్నట్లు తెలిపారు. హరీశ్‌రావు ప్రోత్సాహం మరువ లేనిది అని కొనియాడారు.హరీశ్‌రావు ప్రజలతో మమేకమై పనిచేసే నాయకుడిలా ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ యూకే నాయకులు పవన్ రావు,శివసాయి,మహేందర్, వరుణ్, హరికృష్ణ,పవన్,అక్షయ్,రవి,ఉమాకాంత్,సమర సీమరెడ్డి పాల్గొన్నారు.

## సర్వీసు రహదారి, డ్రైనేజీ లేక ఇబ్బందులు

దామరచర్ల, జూన్ 03 ( విజన్ ఆంధ్ర )



నార్కట్ పల్లి-అద్దంకి వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణం జరిగినా కొన్ని చోట్ల సర్వీసు రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంలో జాప్యం జరు గుతోంది... ప్రభుత్వంతో ఒప్పందం ప్రకారం రహదారి వెంట ఉన్న గ్రామా లలో మౌలికవసతులు కల్పించాల్సిన బాధ్యత రహదారి నిర్మాణ సంస్థపై ఉంది. దామరచర్ల మండల కేంద్రంలో రహదారిని విస్తరించినప్పటికీ సర్వీసు రహదారులు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టలేదు. భూ సేకరణ జరిపి ఎంతో కాలం అయ్యింది. డ్రైనేజీ కాలువ లేకపోవడంతో మురుగునీరు రహదారిపై ప్రవహిస్తోంది. ఇళ్లు, దుకాణాల ముందు గుంతలు తీసు కొని మురుగునీటిని అందులోకి మళ్లిస్తు న్నారు గుంతలు నిండగానే ఆ నీరంతా రోడ్డుపైకి వస్తున్నాయి.దింతో తీవ్ర దుర్గంధం వెలువడుతుండడం తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా సర్వీసు రహదారి లేకపోవడంతో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా ఉంది. స్థానికులు పలుమార్లు అధికా రుల దృష్టికి తెచ్చినా ఫలితం లేదు. తక్షణమే సర్వీసు రోడ్డు, డ్రైనేజీ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

## సాంస్కృతిక సారధి కళాకారులకు సన్మానం

సంస్థాన్ నారాయణపురం, జూన్ 3 (విజన్ ఆంధ్ర):



సంస్థాన్ అనంతపురం మండల కేంద్రంలో సాంస్కృతిక సారధి కళాకారుల బృందం బేటి పడావో బేటి బచావో కార్యక్రమాన్ని నిర్వహించారు. సాంస్కృ తిక సారధి కళాబృందం బోయినపల్లి రంగన్న, పాశం రాములు, యాట సంధ్య, బోనాల నరేందర్, గుండెల లింగస్వామి, లావణ్య, సిద్ధు కళాకారు ల ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ రమేష్ బాబు సన్మానించారు. ఈ సందర్భంగా రాచకొండ రమేష్ బాబు మాట్లాడుతూ... కలల కోసం కాదు ప్రజల కోసం కళాకారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాకారులను ప్రోత్సహిస్తూ ప్రజలకు వారి కళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిలువేరు అంజయ్య, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి కొండ నవీన్ గౌడ్,బానోత్ కిరణ్ నాయక్,వడ్డేపల్లి శివప్రసాద్ పాల్గొన్నారు.

## మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం

### -ఏవి కిరణ్ కుమార్

భువనగిరి జూన్ 3 (విజన్ ఆంధ్ర):



భువనగిరి మున్సిపల్ పరిధిలోని సింగనగూడెం డబల్ బెడ్ రూమ్ లను జూన్ రెండవ తేదీన లబ్ధిదారులకు అందిస్తామని ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం మరియు అధికారులు మాట తప్పినారని భువనగిరి పట్టణ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు అందరూ కలిసి డబుల్ బెడ్ రూమ్ల వద్ద సమావేశం ఏర్పాటు చేసుకొని 2023 ఆగస్టులో మాకు మాజీ ఎమ్మెల్యే శ్రీ పైళ్ల శేఖర్ రెడ్డి పట్టాలు ఇవ్వడం జరిగింది కానీ 2,3 నెలల కాల వ్యవధిలోనే ప్రభుత్వం మారడంతో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేయడంతో లబ్ధిదారుల మందిరం కలిసి గతంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద మరియు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలు నిర్వహించడం జరిగింది, ఆ క్రమంలో భువనగిరి ప్రస్తుత శాసనసభ్యులు తక్షణమే పనులు చేపిచ్చి మీకు ఇస్తానని 2.5 కోట్ల రూపాయలతో మౌలిక వసతులు కల్పిస్తానని, మాట ఇచ్చి సంవత్సరం కాలం కావస్తున్న కానీ పనులు ఇంతవరకు పూర్తి కాలేదు అని ,గత నెలలో అధికారులు జూన్ 2వ తేదీన అందరి చేత గృహప్రవేశాలు చేయిస్తామని మాట ఇవ్వడం జరిగింది కానీ పనులు ఇప్పటివరకు పూర్తి కాకపోవడం చేత లబ్ధిదారులమందరము గృహప్రవేశం చేస్తామని నిర్ణయించుకోవడం జరిగింది అని దానికి గాను బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులందరికీ మేము మద్దతుగా ఉంటాం మీరు ఏ నిర్ణయం తీసుకున్న ఎల్లవేళలా తోడుంటామని మాట ఇవ్వడం జరిగింది అని లబ్ధిదారులు తెలిపారు. ఈ క్రమంలో భువనగిరి ఆర్డీఓ విచ్చేసి లబ్ధిదారులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో మాట్లాడి గతంలో ఇచ్చిన మాట ప్రకారం పనులు పూర్తికా లేదు కానీ ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వండి కలెక్టర్ తో మాట్లాడి పూర్తి చేసే తేదీని ప్రకటిస్తానని చెప్పడంతో అక్కడినుండి లబ్ధిదారులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారి మాట మీద గౌరవంతో వెను తిరగడం జరిగింది. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతో పాటు బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏ వి కిరణ్ కుమార్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు నాకోటి నగేష్, చీమల రాజు నాయకులు చెన్న మహేష్, కాజా అజీముద్దీన్,ఏలే శివ, తాడూరుబిక్షపతి, ఎన్నబోయిన జాంగీర్, ఇక్బాల్ చౌదరి, శాగంటి నరసింహ, కాజం,గుజ్జ పవన్, సిరిపంగ సుభాష్, వేముల కృష్ణ, నాగారం సూరజ్, అంజాద్, రొయ్యల పవన్,చిన్న పాల్గొనడం జరిగింది.

## నేటి నుంచి ప్రజాపాలన గ్రామసభలు

పెన్‌పహాడ్, జూన్ 3 ( విజన్ ఆంధ్ర):



మండల వ్యాప్తంగా నేటి నుంచి జూన్ 10వ తేదీ వరకు "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" గ్రామ సభలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభం కానున్నాయని మం డల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ. జానయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 8:30 గంటలకు ఆయా గ్రామ పంచాయతీకార్యాలయాలు, ప్రభు త్వ పాఠశాలల ప్రాంగణాలలో ఈ సభలను నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.తొలిరోజు జూన్ 4న అనాజీపురం, అనంతారం, అన్నారం బ్రిడ్జ్, భక్తలాపురం, చీదెళ్ల, చెట్ల ముకుందాపురం, చిన సీతారాం తండాలలో సభలు జరుగుతాయని జానయ్య వివరించారు. అనంతరం జూన్ 6న ధర్మాపురం, దూపహాడ్, దోసపహాడ్, దుబ్బ తండ , గాజుల మల్కాపురం, గూడెపుకుంట తండా,జల్మలకుంట తండా , లింగాల, మాచా రం, మేగ్యా తండాలలో నిర్వహిస్తామన్నారు. జూన్ 8న మహమ్మదాపురం, మొర్సకుంటతండా, ఎన్. అన్నారం, నాగులపహాడ్, నారాయణగూడెం లోనూ, చివరిరోజు జూన్ 10న న్యూ బంజారా హిల్స్ తండా, పెన్‌పహాడ్, పొట్లపహాడ్, రంగయ్యగూడెం, సింగిరెడ్డిపాలెం, తంగెళ్లగూడెం గ్రామాలలో ఈ సభలు జరగనున్నట్లు వెల్లడించారు.ప్రజాసమస్యల తక్షణ పరిష్కారం, గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సాగే ఈ సభల పర్యవేక్షణకు ప్రత్యేక నోడల్ అధికారుల బృందాన్ని రంగంలోకి దించామని ఎంపీడీవో తెలిపారు. ప్రజలందరూ నిర్ణీత సమయానికి హాజరై ఈ సభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## నకిరేకల్ లో కదం తొక్కిన జర్నలిస్టులు

బలమైన సంఘంగా చేస్తుందని, రాష్ట్రంలో ఇప్పటివరకు 14వేల సభ్యత్వాలు వచ్చాయని రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలపై 24 గంటలు పనిచేస్తున్నామని ఆయన అన్నారు.మహాసభల సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె.నాగయ్య,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సాంబశివారెడ్డి, నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకు సతీష్, గౌరవాధ్యక్షులు రేపాల సతీష్, నియోజకవర్గ నాయకులు బయన్న, శీను, కందగట్ల శ్రీధర్, బుడిగ సైదులు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హైమాక్స్ పోల్స్ ఏర్పాటు చేయండి

భువనగిరి జూన్ 3(విజన్ ఆంధ్ర):



మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి మున్సిపల్ కమిషనర్ ని 30వ వార్డు కౌన్సిలర్ ఎండి.లయిక్ అహ్మద్ ఆధ్వర్యంలో కలిసి పట్టణంలోని ముస్లిం మైనార్టీల స్మశాన వాటికల లో హైమాక్స్ పోల్స్ ఏర్పాటు చేసి నూతన లైట్లు వేయాలని వినతి పత్రం ఇచ్చారు.దానికి వారు సానుకూలంగా స్పందించడంజరిగింది ఈ సందర్భం గా కౌన్సిలర్లు మాట్లాడుతూ ఇట్టి సమస్యను శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వారు సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి నూతన పోల్స్ వేయిస్తానని తెలుపడంజరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి పట్టణ ముస్లిం మైనార్టీల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా రాత్రి వేళలో చనిపోయిన వారి యొక్క అంతక్రియలు చేయాలంటే లైట్స్ లేని కారణంగా ఇబ్బందికరంగా ఉందని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో 27వ వార్డు కౌన్సిలర్ ఎండి.బురాన్‌ఉద్దీన్ మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ సుజాయ తలీ కౌసర్ 7వ వార్డు కౌన్సిలర్ కుక్కదువు పద్మ సోమయ్య పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఫార్మర్ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

మునుగోడు, జూన్ 03 (విజన్ ఆంధ్ర)




మునుగోడు మండల పరిధిలోని బీరెల్లి గూడెం గ్రామంలో బుధవారం రోజున ఫార్మర్ రిజిస్ట్రీ పై రైతులకు అవగాహన కల్పించారు, వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నరసింహ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ. అదేవిధంగా ఎరువులు ఆన్లైన్ బుకింగ్ చేసుకోవాలంటే మొబైల్ అప్లికేషన్ చేయించుకోవాలని రైతులకు అవగాహన కల్పించడవె ానది,పంట మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కల్పించి పంట మార్పిడి విధానం అవలంబించాలని రైతులకు పప్పు ధాన్యాలైన కంది పెసర మినుము పంటలు సాగు చేసినట్లయితే భూమి సారవంతం అవుతుంది,ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకుని భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వాడుకోవాలని వివరించారు, పచ్చిరొట్ట ఎరువులు అయినా జీలుగా జనుము వేసి పూత దశకు వచ్చిన తర్వాత భూమిలో కలియ దున్నడం వల్ల భూసారం పెరుగుతుందని రైతులకు పలు సూచనలు చేశారు,పత్తి విత్తనాలు కొనుగోలు చేసే ముందు తీసుకోవలసిన జాగ్రత్తల పైన రైతులకు అవగాహన కల్పించారు,మనం తీసుకున్న విత్తనమునకు ఖచ్చితంగా బిల్ తీసుకోవాలని తీసుకున్న విత్తనాలు మనకు ఇచ్చిన రసీదులో సంబంధించిన వివరాలు నమోదు చేసిన రాలేదా చూసుకొని బిల్లులు జాగ్రత్తగా పెట్టుకోవాలని రైతులకు సూచించారు, ఫార్మర్ రిజిస్ట్రీ,మొబైల్ అప్లికేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో. గ్రామ సర్పంచ్ దాసరి గోవర్ధన్ గారు, ఉప సర్పంచ్ దొటి వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి వెంకన్న, గ్రామ రైతులు, దాసరి సత్యనారాయణ, లింగస్వామి, జంగయ్య తిరుమలేష్,శేఖర్,దొటి వెంకన్న,నరసింహ మహారాజు,పాల్గొన్నారు.

## పేద ప్రజలను మోసం చేసిన పార్టీ బిఆర్ఎస్

భువనగిరి, జూన్ 3 (విజన్ ఆంధ్ర);



డబుల్ బెడ్ రూం ఇండ్ల విషయంలో బి.ఆర్.ఎస్ పార్టీ ఆందోళన కార్యక్ర మంచేయడం సిగ్గు చేటని, గతంలో వాళ్ళు అధికా రంలో ఉన్నప్పుడు సోయి సోంపు లేక పేద ప్రజలను మోసం చేసి ఏమి ఎరుగని అమాయకుల్లా ఆందో ళన చేస్తున్నారని, వాళ్ళు అసం పూర్తిగా వదిలేసిన ఇండ్లను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి సుమారు 3 కోట్ల రూపా యలతో మౌలిక వసతుల పనులు చేయిస్తున్నారని, ప్రతిరోజు అధి కారు లతో మాట్లాడుతూ కాంట్రాక్టర్ పై ఒత్తిడి తెస్తూ దాదాపు పనులు పూర్త య్యేల చేశారని, తొందర్లోనే లబ్ది దారులకు ఇండ్లు ఇవ్వడం జరుగు తుందని అన్నారు. ఇకనైనా బుద్ది తెచ్చు కుని ప్రజలను మోసం చేసే పనులు మానుకోవాలని హితవు పలికినారు.

## కోటయ్య చిత్రపటానికి నివాళులు

పెన్‌పహాడ్, జూన్ 3 ( విజన్ ఆంధ్ర ):





మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో బుధవారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు, టీఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఒగ్గ దేవయ్య మామయ్య అయిన పెరపంగి కోటయ్య దశదిన కార్యక్రమానికి పెన్‌పహాడ్ గ్రామ సర్పంచ్ ఒగ్గ రవి, టీఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్ మాదిగ హాజరై, కోటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మృతుడు పెరపంగి కోటయ్య కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు. సమాజంలో ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఎంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శి మీసాల సోమయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి సైదులు, ఒగ్గ బిక్షం, ఒగ్గ రాజు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, టీఎమ్మార్పీఎస్ కార్యకర్తలు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

## టిబి వ్యాది నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలి

వలిగొండ, జూన్ 3 (విజన్ ఆంధ్ర)



టి బి వ్యాదిని ముందస్తుగా గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ వంశీ అన్నారు.బుధవారం మండలం లోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆధ్వర్యంలో వెల్వర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక చాతి ఎక్సరే శిబిరాన్ని ఆయన ప్రారం భించి మాట్లాడుతూ ఈ శిబిరం టి బి వ్యాదిని గుర్తించడానికి ఎంతో ఉప యోగపడుతుందని అన్నారు.గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చెముడాల అనిత,డాక్టర్ వేణు మాదవి సిబ్బంది అశోక్,అనురాధ, సుదర్శన్,సైదులు, ఉమేష్, జానకి, అశ్విని , జె సత్తయ్య, శ్రవణ్, సుధాకర్, సరళ, ఉషారాణి, లక్ష్మినమ్రత, లక్ష్మీనరసమ్మ, జ్యోతి,రేష్మ, చామంతి,ఉపేంద్ర,గిరిబాబు,ఉక్కుర్తి స్వామి పాల్గొన్నారు.

## నెమరగోములలో చెరువును తలపిస్తున్న రోడ్లు

బీబీనగర్,జూన్ 3(విజన్ ఆంధ్ర)



బీబీనగర్ మండల పరిధిలోని నెమర గోములలో బుధవారం సాయంత్రం కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయమై చెరువును తలపించాయి ప్రతి సారీ చిన్నపాటి వర్షం పడిన రోడ్లపైకి వర్షపు నీరు వచ్చి చేరుతుంది.వర్షపు నీరు ఎటు వెళ్లే మార్గం లేక రోడ్లపై నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది అక్కడక్కడ సిసి రోడ్లు కట్ చేసి ఇండ్లకు మంచినీటి పైప్ లైన్ లు,డ్రైనేజీ పైప్ లైన్ లు వేసిన చోట గుంతలుగా ఏర్పడడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది.రోడ్లపై పైప్ లైన్ల మూలంగా ఏర్పడిన గుంతలను పూడ్చి మరమ్మత్తులు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## స్వర్ణ గిరిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరువీధి ఉత్సవం

భువనగిరి, జూన్ 3 (విజన్ ఆంధ్ర):



విశ్వేశ్వరుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింప జేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు.ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్య మానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారిని దర్శించుకున్నారు.

## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నకిరేకల్ మండల కమిటీ ఎన్నిక

నకిరేకల్ జూన్ 03(విజన్ ఆంధ్ర ):







తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ నకిరేకల్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి తెలిపారు.నూతన కమిటీ అధ్యక్షుడిగా బెల్లి సాయి కుమార్, ఉపాధ్యక్షులు తూడి మోహన్ ప్రధాన కార్యదర్శి గడగోజు రవీంద్ర చారి కోశాధికారిగా భూపతి గోపి, కార్యదర్శిగా నరసింహ, సహాయ కార్యదర్శిగా సైదులు ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా నాగార్జున రెడ్డి, రాజు ,గోవర్ధన్, చందు ఎన్నికయ్యారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి , యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. , జర్నలిస్టుల సంక్షేమం అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డ్స్, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు... ఎన్నిక పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు.

## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మండల కమిటీ ఎన్నిక

కేతేపల్లి జూన్ 03 (విజన్ ఆంధ్ర)





కేతేపల్లి మండల జర్నలిస్టుల సంఘం (టి యు డబ్ల్యు జే- ఐజేయు) నూతన అధ్య క్షుడిగా ఎడ్ల ఆనయ్య (ఆంధ్రప్రభ) ను ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నకిరేకల్ పట్టణంలో టియు డబ్ల్యుజే ఐజేయు సం ఘంజిల్లా మహా సభలు బుధవారం నిర్వహించారు ఈ మహాసభల సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి నియోజకవర్గ అధ్యక్షుడు చెరుకు సతీష్ ల సమక్షంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలో అధ్యక్షునితో పాటు గౌరవ అధ్యక్షులు చందా రామమూర్తి( మనసాక్షి) ఉపాధ్యక్షుడు మెరుగు మల్ల బిక్షం (విజన్ ఆంధ్ర ) కోశాధికారి అలుగుబెల్లి విజయ్ కుమార్ రెడ్డి (సాక్షి) చెరుకు మల్లయ్య (నవతెలంగాణ) తిరుగుడు శ్రీనివాస్ (మన తెలంగాణ)లతో పాటు మరికొందరిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## 86మందికి ఉచిత కంటి పరీక్షలు

బీబీనగర్, జూన్ 03 (విజన్ ఆంధ్ర)



బీబీనగర్ మండలం రామునిగుండ్ల తండ గ్రామపంచాయతీలో సర్పంచ్ బానోతు గోపీ నాయక్ ఆధ్వర్యంలో కంటి శిబిరం నిర్వహించారు. గ్రామ ప్రజలకు మెరుగైన కంటి ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ కంటి శిబిరాన్ని ఆనంద్ ఐ ఇన్‌స్టిట్యూట్, హబ్సిగూడ వైద్య బృందం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, ఆప్టోమెట్రిస్టులు శిరీష, నవ్య, ఉమ, నాగరాజు, క్యాంప్ కో-ఆర్డినేటర్ యు. పూర్ణచందర్ పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు.ఈ సందర్భంగా మొత్తం 86 మంది గ్రామస్తులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్యుల సూచనలు అందజేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలను చేరువ చేయడంలో ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని సర్పంచ్ గోపీ నాయక్ తెలిపారు. అలాగే గ్రామ ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఇటువంటి ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోతు శ్రావణి -- శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి టి. విద్య, వార్డు సభ్యులు బానోతు రావి, భూక్యా సుధాకర్, బానోతు పచ్చ, దారావత్ రాజు, జరుపుల లింగం, బానోతు జగ్గు, బానోతు తులసిరాం తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కంటి పరీక్షలు చేయించుకోవడంతో శిబిరం విజయవంతమైంది.

## ఘోర రోడ్డు ప్రమాదం

## గొర్రెల కాపరి, 150 గొర్రెలు మృతి బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రాజకీయ ప్రముఖులు

దేవరకొండ, జూన్ 3 (విజన్ ఆంధ్ర):





రోడ్డు ప్రమాదంలో గొర్రెల కాపరి తో పాటు 150 గొర్రెలు మృతి చెందిన సంఘటన బుధవారం తెల్లవారుజామున నల్లగొండ జిల్లా డిండి మండలం ఎర్రగుంటపల్లి వద్ద చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ తాలూకా కోడేరు గ్రామానికి చెందిన గొర్రెల కాపరి చిట్టిగొండ ఎల్లయ్య(35), తన భార్య పద్మ, కుమారుడు మల్లికార్జున్ లతో కలిసి గొర్రెల మేత కోసం ఆరు నెలల క్రితం గుంటూరు జిల్లాకు వలస పోయాడు. వేసవికాలం ముగియడంతో మంగళవారం రాత్రి గుంటూరు జిల్లా మండే పూరి గ్రామం నుండి డీసీఎం వాహనంలో గొర్రెలను ఎక్కించుకొని తన స్వగ్రామానికి బయలుదేరాడు. ఈ క్రమంలో ఎర్రగుంటపల్లి గ్రామ సమీపంలో మరమ్మత్తు కు గురై రోడ్డు పక్కన నిలిపి ఉంచిన లారీని గొర్రెల లోడుతో వెళ్తున్న డీసీఎం బలంగా ఢీకొట్టడంతో ఎల్లయ్య అక్కడికక్కడే మృతిచెందగా, 150 గొర్రెలు సైతం మృతి చెందాయి. గొర్రెలను తీసుకెళ్తున్న వాహనం డ్రైవర్ రాము తీవ్ర గాయాల పాలయ్యాడు. అతని పరిస్థితి విషమంగా ఉంది. మృతుని భార్య పద్మకు గాయాలయ్యాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గొర్రెల కాపరి ఎల్లయ్య కుటుంబాన్ని ఆదుకునేందుకు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్, రాష్ట్ర కురుమ గొల్లల కార్పొరేషన్ చైర్మన్ సరిత యాదవ్, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, కార్పొరేషన్ డైరెక్టర్ క్యామ మల్లేష్ లు మృతుని భార్య పద్మమ్మకు లక్ష రూపాయల తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. కార్పొరేషన్ నుండి మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని కార్పొరేషన్ చైర్ పర్సన్ సరిత యాదవ్ చెప్పారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు.

